జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు
9493175631, 9908327950
7989694528, 9440231967



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం





# నిజామాబాద్
శనివారం ,20, జులై 2024 5 పేజీలు


## కుళ్లిన కూరగాయలతో భోజనం పెడుతున్నారు



3లో..

## రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లకు సన్మానం



5లో..

### కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం
### ధైర్యంగా ఉండండి
### బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**నిజామాబాద్, జులై 19 ప్రజా జ్యోతి (బ్యూరో):** ఈ రోజు బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్గల్ మండలంలో ఘనంగా స్వాగత ర్యాలీ నిర్వహించి మండలంలో గల సహస్ర గార్డెన్ నందు బాల్కొండ లోని అన్ని మండల అధ్యక్షులు మరియు నాయకుల ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు, మినరల్ డెవలప్మెంట్ చైర్మన్గా నియమింపబడిన ఈరవత్రి అనిల్ ,తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమింపబడిన మానాల మోహన్ రెడ్డి ,వితనాభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## విద్య, వైద్య రంగాల పనితీరులో
# స్పష్టమైన మార్పు కనిపించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
### మోర్తాడ్ సీ.హెచ్.సీ, గాండ్లపేట్ పాఠశాల తనిఖీ



2లో..

**నిజామాబాద్, జులై 19 ప్రజా జ్యోతి (బ్యూరో) :** విద్య, వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించేలా సంబంధిత అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. శుక్రవారం ఆయన మోర్తాడ్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, గాండ్లపేట్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ లోని లేబొరేటరీ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డ్, ఆక్సిజన్ ప్లాంట్, లేబర్ రూమ్, మెటర్నిటీ వార్డు, రోగులు, వారి సహాయకులకు భోజనం తయారు చేస్తున్న కిచెన్ రూమ్, వ్యాక్సినేషన్ గది తదితర వాటిని పరిశీలించారు. 30 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలో ప్రతిరోజూ ఎంతమంది రోగులు సందర్శిస్తారు,ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు,



# లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే



**రెంజల్ ప్రజా జ్యోతి జులై 19 :** నిరుపేద ఆడపిల్లల కుటుంబాలలో వెలుగులు నింపేందుకై, వారి తల్లిదండ్రులకు ఆర్థిక అభివృద్ధి కోసం చెక్కులను అందజేయడం జరుగుతుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. రెంజల్ మండలంలోని సాతాపూర్ లో సామియా గార్డెన్లో శు క్రవారం మండలంలోని లబ్ధిదారులైనటువంటి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆడబిడ్డలకు ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ మంజూరు చేస్తూ ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ శ్రవణ్ కుమార్, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర నాయకులు తాహెర్బిన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్, నాయకులు సాయ రెడ్డి, జావిద్, ధనుంజయ్, రాములు, గంగా కృష్ణ, ఒడ్డెక్క మోహన్, లచ్చవార్ నితిన్, గైసోద్దిన్, నరసయ్య, మోహన్, రవి, పోచయ్య, శ్రీనివాస్, కార్తీక్, సాయిలు, కృష్ణ, కిరణ్, గంగాధర్, సాయినాథ్, ఇంద్ర రెడ్డి, కవిత, సవిత, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత




**బోధన్,జులై 19 (ప్రజా జ్యోతి) :** మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అపెక్స్ వైటల్ లైన్స్ క్లబ్ సభ్యులు పావులూరి వేంకటేశ్వర రావు అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణం తట్టికోట్ కాలనిలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మొక్కల పెంపకం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.నాటిన మొక్కలను విద్యార్థులు దత్తత తీసుకోవాలని అన్నారు.పాఠశాలకు వచ్చిన వెంటనే దత్తత తీసుకున్న మొక్కలకు నీళ్ళు పోయాలని సూచించారు. మొక్కలను పెంచడం ద్వారా పర్యా వరణాన్నిపరి రక్షించే వీలుంటుందనారు. విద్యార్థులు ఇంటివద్ద ఖాళీ స్థలం లో కూడా మొక్కలు నాటాలని సూచించారు. విద్యార్థుల కు నోటుబుక్కులు పంపిణీ చేశారు.పిల్లల యొక్క పౌష్టిక ఆహార నిమిత్తము బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు పాఠశాల ఉపాధ్యాయులు కిషోర్ కుమార్ లైన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అపెక్స్ వైటల్ ప్రెసిడెంట్ లంక జెరూష సెక్రెటరీ అనిల్,రీజియన్ చైర్పర్సన్ పల్లెంపాటి శ్రీధర్ , జోన్ చైర్పర్సన్ లంకా రవి, డిసీ.పావులూరి వెంకటేశ్వరరావు, క్లబ్ సభ్యులు పి.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలి

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

## మోర్తాడ్ సీ. హెచ్.సీ, గాండ్లపేట్ పాఠశాల తనిఖీ



**నిజామాబాద్,జులై 19 ప్రజా జ్యోతి (బ్యూరో) :** విద్య, వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించేలా సంబంధిత అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు.శుక్రవారం ఆయన మోర్తాడ్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, గాండ్లపేట్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. సీ. హెచ్.సీ లోని లేబొరేటరీ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డ్, ఆక్సిజన్ ప్లాంట్, లేబర్ రూమ్, మెటర్నిటీ వార్డు, రోగులు, వారి సహాయకులకు భోజనం తయారు చేస్తున్న కిచెన్ రూమ్, వ్యాక్సినేషన్ గది తదితర వాటిని పరిశీలించారు.30 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలో ప్రతిరోజూ ఎంతమంది రోగులు సందర్శిస్తారు,ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, సరిపడా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా? తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాము కాటుకు గురైన వారికి స్థానికంగా చికిత్స అందిస్తున్నారా అని ఆరా తీశారు. సీ. హెచ్.సీలోనే కాన్పులు జరుగుతున్నాయా అని ప్రశ్నించగా, సాధారణ కాన్పులను స్థానికంగా నిర్వహిస్తున్నామని, సిజేరియన్ చేయాల్సిన కేసులను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నామని మెడికల్ ఆఫీసర్ సమాధానం ఇచ్చారు. పాముకాటుకు గురైన వారికి కూడా ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉందని, సరిపడా మందులను సిద్ధంగా ఉంచుకున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని, అవసరమైన మందులు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జ్వరం వంటి వ్యాధులతో చికిత్స కోసం వచ్చే వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, మలేరియా, డయేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలని హితవు పలికారు. సీ. హెచ్.సీ పరిసరాల్లో పిచ్చిమొక్కలు పేరుకుపోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వైద్యుల కొరత తీవ్రంగా ఉందని స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా, నూతన భవనంలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నందున స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ఆసుపత్రికి మార్చురీ మంజూరైనందున వెంటనే నిర్మాణాన్ని ప్రారంభించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. కాగా, గాండ్లపేట్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు పూర్తయినందున తక్షణమే ఎం.బీ రికార్డు పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని, తద్వారా వర్క్ ఏజెన్సీలకు బిల్లులు మంజూరు చేయవచ్చని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధన తీరును కలెక్టర్ పరిశీలించారు. ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారా అని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కలెక్టర్ మోర్తాడ్ శివారులో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మోర్తాడ్ ఎంపిడిఓ ఆఫీసులో కొనసాగుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించి, దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.వి.దుర్గాప్రసాద్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శివశంకర్, మోర్తాడ్ మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ తదితరులు ఉన్నారు.



# నివాళులు అర్పించిన సిపిఐ ఎంఎల్ నాయకులు

**రెంజల్ ప్రజా జ్యోతి జులై 18 :**



అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ అకాల మరణం చెందడంతో ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో రెంజల్ మండల కమిటీ తరఫున ఆయన చిత్రపటానికి పూలమాలవేసి,నివాళి అర్పించి,విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ( ఎం ఎల్ ) ప్రజాపంథా మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్ మాట్లాడుతూ.... అన్న గత%శీ%లో దున్నే వానికి భూమి కావాలని, పీడిత ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి , 45 సంవత్సరాలు పనిచేస్తున్న తరుణంలో అకాల మరణం పొందారున్నారు. అకాల మరణం పార్టీకి తీరని లోటని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న,, పార్వతి రాజేశ్వర్, మండల నాయకులు ఒడ్డెన్న, షేక్ నసీర్,గోపాల్, పోశెట్టి, సాయిలు, అమిద్, జబ్బార్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి

# రైతుల కుటుంబాల్లో ఆనందాన్ని నింపారు



**బోధన్,జులై 19 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీ ల పథకంలో భాగంగా రైతు రుణమాఫీ చేసి రైతుల కుటుంబాలలో ఆనందాన్ని నింపారని బోధన్ మండలం ఆమ్దా పూర్ మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి గంగాధర్ ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రైతు బాంధవుడు బోధన్ ఎమ్మెల్యే పెద్దలు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు,రైతులు కలిసి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రూపాయలలో 1 లక్ష రూపాయల వరకు పంట రుణాలు మాఫీ చేయడం పట్ల రైతులు ఆనందంతో పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు,కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**బోధన్,జులై 19 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన సందర్భంగా శుక్రవారం సాలూర మండలం హున్సా గ్రామంలో రైతులు,కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. రైతులు కాంగ్రెస్ నాయకులు గ్రామంలో ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు, రైతులకు మిఠాయిలు తినిపించి బాణాసంచాలు కాల్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మందర్న రవి, మాజీ ఎంపీటీసీలు శంకర్ పటేల్,శివకుమార్,కాంగ్రెస్ నాయకులు హనుమాన్లు, నరేందర్,గడ్డం శీను,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# పోతంగల్ గ్రామం లో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

## ఆకస్మికంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయట

**కోటగిరి, జూలై 19, ప్రజాజ్యోతి.**







గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమం శుక్రవారం ఆకస్మికంగా మండల ఆరోగ్యశాఖ అధికారి గోవర్ధన్ ఆకస్మికంగా పరిశీలన చేయడం జరిగింది. పోతంగల్ గ్రామం నందు ఉన్న 6 వ బ్లాక్ పరిసరాలలో దోమల యొక్క లార్వా చెడి పోయిన వస్తువులలో, కుండీలలో, టైర్స్ నందు గమనించి తొలగించటం జరిగింది, ఈ కార్యక్రమం తో పాటు సిబ్బంది చేస్తున్న ఇంటి ఇంటి సందర్శన కార్యక్రమం ఐ డి సి ఎఫ్ కార్యక్రమం పరిశీలన చేయటం జరిగింది చిన్న పిల్లలను ఈ కళానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పిల్లలలో ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించాలని, చికిత్స వెంటనే తీసుకోవాలని తెలియ చేయటం జరిగింది, దోమల యొక్క లార్వా అక్కడ అక్కడ తొలగించటం జరిగింది ఈ కార్యక్రమం నందు స్థానిక ఆరోగ్య కార్యకర్త సంగీత, ఆశ అనిత పాల్గొన్నారు,ఈ బ్లాక్ నందు మొత్తం పరిసరాల పరిశుభ్రత పరిశీలన చేయటం జరిగింది, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఇంటి ఇంటి సందర్శనలో తెలియ చేయటం జరిగింది, ప్రజలకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, చేతుల పరిశుభ్రత పాటించాలని, ఇంటి ఆవారాణలో నీరు నిలువకుండా చూసుకోవాలని తెలియ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

# కుళ్లిన కూరగాయలతో భోజనం పెడుతున్నారు

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా శ్రీ చైతన్య విద్యా సంస్థలు

**నిజామాబాద్, జులై 19 ప్రజా జ్యోతి (బ్యూరో):**




నిజామాబాద్ నగరంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు కుళ్ళిన కూరగాయలతో భోజనం వండి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ని విద్యార్థుల ఫిర్యాదుతో మెస్ లో కూరగాయలను పరిశీలించడం జరిగింది. అనంతరం డీఈవో దుర్గాప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు.అనంతరం రాజేశ్వర్ మాట్లాడుతూ... లక్షల రూపాయల ఫీజులు తీసుకుంటూ విద్యార్థులకు సరైనటువంటి భోజనం వండి పెట్టడం లేదని , కుళ్ళిన కూరగాయలు మెస్ లో ఉన్నాయని,నీళ్లతో ఫ్రిజ్ లో మొత్తం నాచు పేరుకుపోయిందని ,చనిపోయిన పురుగులు ఉన్నాయని,నాసిరకం భోజనం పెడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని. టాయిలెట్స్ శుభ్రంగా లేవని,కావున శ్రీ చైతన్య విద్యా సంస్థల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని,హాస్టల్ పర్మిషన్ రద్దు చేయాలని లేనిచో కలెక్టర్ ని కలుస్తమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రిన్స్,రవీందర్,అక్షయ్,రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

**నిజామాబాద్, జూలై 19 ప్రజా జ్యోతి (బ్యూరో) :**

ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ఇప్పటికే మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. అయితే వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిచేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్లో అందుబాటులోకి తెచ్చిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రశాంత్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తిక్ ఉన్నారు.




# సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా బొగ్గుల రవీందర్

**బోధన్, జూలై 19 (ప్రజా జ్యోతి) :** బోధన్ లోని సీనియర్ సివిల్ జడ్జి,జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో ప్రభుత్వం తరపున కేసులు వాధించడం కోసం సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా బోధన్ పట్టణం రాకసిపేటకు చెందిన సీనియర్ న్యాయవాది బోగ్గుల రవీందర్ ను నియమిస్తు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.పదవి బాధ్యతల్లో భాగంగా రవీందర్ బోధన్ లో గల సీనియర్,జూనియర్ సివిల్ జడ్జి ల కోర్ట్ లో ప్రభుత్వం తరపున కేసులను వాదించవలసి ఉంటుంది.ప్రభుత్వం న్యాయవాదిగా నియామకం పొందిన రవీందర్ 1992 నుండి న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నరు.సమాజ సేవలో భాగంగా ఆయన పలు సంవత్సరాల గా రాజకీయ పార్టీలలో చురుకుగా వ్యవహరించారు. బోధన్ పట్టణ మున్నూరు కాపు సంఘం కోశాధికారి గా వ్యవహరించడం తో పాటు రాకాసిపేట తర్ఫ మున్నూరు కాపు సంఘము ముఖ్య నాయకులుగా గుర్తింపు పొందారు.రవీందర్ సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా బాధ్యతలు చెప్పట్టడం పట్ల బోధన్ బార్ అసోసియేషన్ కి చెందిన సీనియర్,జూనియర్ న్యాయవాదులు,మిత్రులుహర్షం వ్యక్తం చేసి ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తనను ప్రభుత్వ న్యాయవాదిగా నిమించటానికి సహకరించిన బోధన్ శాసన సభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి,స్థానిక నాయకులు, శ్రేయోభిలాషులకు,మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. తన పదవి బాధ్యతలను సమర్ధవంతంగా,సక్రమంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.



# సీఎం, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలభిషేకం



**బోధన్,జూలై 19 (ప్రజా జ్యోతి) :** బోధన్ మండలంలోని భవానీపేట్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు,రైతులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని అన్నారు.రెండు లక్షల రుణమాఫీ లో భాగంగా 1 లక్ష రూపాయలు రుణమాఫీ చేయడంతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోట గంగాధర్,మాగిరి పోశెట్టి, కొడాలి గోపి,మాజీ సర్పంచ్ కృష్ణ ప్రసాద్,మాగిరి లింగారాం,పర్చూరి శ్రీధర్, శివరాం,ప్రసాద్,పల్లెంపాటి కిరణ్,ఎల్లారావు,యగ్నేష్, చింటూ సుబ్బారావు,చంటి, కిషోర్,లక్ష్మయ్య, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 19:** ఇటీవల కాలంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలను ఆసరాగా చేసుకొని సైబర్ నేరాలుగాళు మోసాలకు పాల్పడుతున్నారని ఎస్సై ఈ సాయన్న అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కందకుర్తి ఉర్దూ మీడియా పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సైబర్ నేరగాళ్లువాట్సాప్ కు మరియు ఫోన్ కు లింకులను పంపి, వాటి ద్వారా వివరాలను సేకరించి వారి ఖాతాలలోని డబ్బులను కాజేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మరియు చుట్టుపక్కల వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# విద్య, వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**
**మోర్తాడ్ సీ.హెచ్.సీ, గాండ్లపేట్ పాఠశాల తనిఖీ**
**మోర్తాడ్ జులై 19 ప్రజా జ్యోతి ప్రతినిధి**





విద్య, వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించేలా సంబంధిత అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. శుక్రవారం ఆయన మోర్తాడ్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, గాండ్లపేట్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ లోని లేబొరేటరీ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డ్, ఆక్సిజన్ ప్లాంట్, లేబర్ రూమ్, మెటర్నిటీ వార్డు, రోగులు, వారి సహాయకులకు భోజనం తయారు చేస్తున్న కిచెన్ రూమ్, వ్యాక్సినేషన్ గది తదితర వాటిని పరిశీలించారు. 30 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలో ప్రతిరోజూ ఎంతమంది రోగులు సందర్శిస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, సరిపడా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా? తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాము కాటుకు గురైన వారికి స్థానికంగా చికిత్స అందిస్తున్నారా అని ఆరా తీశారు. సీ.హెచ్.సీలోనే కాన్పులు జరుగుతున్నాయా అని ప్రశ్నించగా, సాధారణ కాన్పులను స్థానికంగా నిర్వహిస్తున్నామని, సిజీరియన్ చేయాల్సిన కేసులను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నామని మెడికల్ ఆఫీసర్ సమాధానం ఇచ్చారు. పాముకాటుకు గురైన వారికి కూడా ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉందని, సరిపడా మందులను సిద్ధంగా ఉంచుకున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని, అవసరమైన మందులు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జ్వరం వంటి వ్యాధులతో చికిత్స కోసం వచ్చే వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, మలేరియా, డయేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలని హితవు పలికారు. సీ.హెచ్.సీ పరిసరాల్లో పిచ్చిమొక్కలు పేరుకుపోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వైద్యుల కొరత తీవ్రంగా ఉందని స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా, నూతన భవనంలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నందున స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ఆసుపత్రికి మార్చురీ మంజూరైనందున వెంటనే నిర్మాణాన్ని ప్రారంభించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. కాగా, గాండ్లపేట్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు పూర్తయినందున తక్షణమే ఎం.బీ రికార్డు పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని, తద్వారా వర్క్ ఏజెన్సీలకు బిల్లులు మంజూరు చేయవచ్చని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధన తీరును కలెక్టర్ పరిశీలించారు. ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారా అని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కలెక్టర్ మోర్తాడ్ శివారులో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మోర్తాడ్ ఎంపిడిఓ ఆఫీసులో కొనసాగుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించి, దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.వి.దుర్గాప్రసాద్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శివశంకర్, మోర్తాడ్ మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ తదితరులు ఉన్నారు.

# రైతుల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ యొక్క లక్ష్యం





**మాజీమంత్రి,బోధన్ ఎమ్మెల్యే**

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 19 :** రాష్ట్రంలోని రైతుల మరియు ప్రజల ఆర్థిక అభివృద్ధి వారి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని సాఠాపూర్ సామియ గార్డెన్ లో రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి మరియు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రైతుల సంక్షేమం వారి ఆర్థిక సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు కాంగ్రెస్ పార్టీ దేని అన్నారు. రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీనా పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని వాటిని ఏడు నెలల కాలంలోపే పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. బోధన్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రైతులందరికీ భారీ ఎత్తున రుణమాఫీ కావడం జరిగిందని అని అన్నారు. పాఠశాలలోని విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత పెంచాలని మండలంలోని ప్రధానోపాధ్యాయులకు ఎమ్మెల్యే ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను ఆడపిల్లల కుటుంబాలకు అండదండగా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ తాహెర్బిన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేశవ వేణు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగుషన్ రెడ్డి కాంగ్రెస్ కిసాన్ చల్ జిల్లా ఉపాధ్యక్షుడు మండల అధ్యక్షుడు ఎమ్మెల్యే రాజు సురేందర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు సాయా రెడ్డి, జావిద్, ధనుంజయ్, హాజీ ఖాన్, రాములు, గంగకృష్ణ, మోహన్, నితిన్, గయసుద్దీన్, నరసయ్య, మోహన్, రవి, పోచయ్య, శ్రీనివాస్, కార్తీక్, సాయిలు, కృష్ణ, కిరణ్, గంగాధర్, సాయినాథ్, ఇంద్రారెడ్డి, కవితా, సవిత, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రికి క్షీరాభిషేకం

**సిరికొండ, జూలై 19 ప్రజా జ్యోతి (ప్రతినిధి):**

రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండలంలోని తాటిపల్లి గ్రామ రైతులు క్షీరాభిషేకం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలు రైతులను నట్టేట ముంచిందని రుణమాఫీ దశలవారీగా చేస్తూ చాలామందికి అన్యాయం చేశారని కెసిఆర్ కుటుంబ పరిపాలనతోనే దోచుకున్నారని వారన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఆరు నెలలు పూర్తికాకముందే తాను ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాలావత్ బన్నాజీ నాయక్, అంబర్ సింగ్ నాయక్,వల్లబ్ శ్రీనివాస్, ప్యాట్ల అంజయ్య, ఎల్లయ్య, కొమురయ్య, మాలవత్ శివరాం నాయక్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# గంజాయి,మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూలై 19**






నిజామాబాద్ సీపీ కాల్మేశ్వర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గల విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం గంజాయి,మత్తు పదార్థాలు,సైబర్ నేరాలు,మహిళలపై జరుగుతున్న అఘాయిత్యల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సును ఏసిపి సోమనాథం,రాజా వెంకట రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి లు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని,డ్రగ్స్ గంజాయి కీ వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎవరైనా గంజాయి అమ్మితే ఉపేక్షించేది లేదని కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. గంజాయి అమ్మే వారి పట్ల తగిన సమాచారం అందించాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని,యువత,విద్యార్థులు గంజాయి కీ దూరంగా ఉండి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే నేరాల పట్ల యువత,విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని,అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం,ఓటీపి,ఏటీఏం,కార్డ్ వివరాలు మరియు పిన్ నెంబర్ ఇతర సమాచారం ఇవ్వదన్నారు. ఈ కార్యక్రమంలో మాక్లూర్ ఎస్ఐ సుధీర్ రావు,సైబర్ క్రైమ్ ఎస్ఐ పూర్ణేశ్వర్,ప్రిన్సిపాల్ గణేష్,అధ్యాపకులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుభకార్యానికి ఒక మొక్కను నాటండి

**సిరికొండ జూలై 19 ప్రజా జ్యోతి (ప్రతినిధి):**



ప్రతి ఒక్కరు తమ జీవితంలో ఏదో ఒక శుభకార్యం తప్పకుండా చేసుకుంటారని పుట్టినరోజులు పెళ్లి రోజులు తదితర శుభకార్యాలకు ఒక మొక్కను తప్పక నాటాలని సిరికొండ గ్రామానికి చెందిన అవధూత స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా మామిడి మొక్కను నాటి పదిమంది యువకులకు మార్గ నిర్దేశం చేశారు ప్రస్తుతం వాతావరణంలో సంభవిస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని పర్యావరణ సమతుల్యానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని అందుకుగాను ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి బాబురావు మోసిన్ బచ్చు మారుతి అజయ్ సూరి నీడ గోపి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు

**నిజామాబాద్ జూలై 19 ప్రజా జ్యోతి (బ్యూరో):**

నిజామాబాద్ ప్రథమ శ్రేణి కోర్టు లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎండి రహీమొద్దీన్, ఆర్మూర్ కోర్టు కు జి రామకృష్ణ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా, కామారెడ్డి కోర్టుకు కృష్ణవేణి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నూతనంగా నియమితులైనరని నిజామాబాద్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ శ్రీ లక్ష్మీ నర్సయ్య ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లకు సన్మానం

## కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం ధైర్యంగా ఉండండి

## బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**నిజామాబాద్, జులై 19 ప్రజా జ్యోతి (బ్యూరో):**





ఈ రోజు బాల్కొండ నియోజకవర్గంలోని బీమ్గల్ మండలంలో ఘనంగా స్వాగత ర్యాలీ నిర్వహించి మండలంలో గల సహస్ర గార్డెన్ నందు బాల్కొండ లోని అన్ని మండల అధ్యక్షులు మరియు నాయకుల ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు, మినరల్ డెవలప్మెంట్ చైర్మన్గా నియమింపబడిన ఈరవత్రి అనిల్ ,తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమింపబడిన మానాల మోహన్ రెడ్డి ,వితనాభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మట్లాడుతూ గతంలో కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకే విద్య వైద్య వ్యవసాయ రంగాలను నిర్వీర్యం చేస్తూ కేవలం దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడని,ప్రజలు సొంత భూమిపై లోన్ తీసుకోకుండా ధరణితో మోసం చేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు మేలు చేసే విధంగా రుణమాఫీ చేస్తున్నారని, మాట ఇచ్చిన విధంగా ధరణి వాళ్ళకు కాకుండా ప్రజల భూములు ప్రజలకు చెందాలని అధికారుల వద్ద సమస్యలు పరిష్కరించే విధంగా రేవంత్ రెడ్డి గల్ కార్యాచరణ సిద్ధం చేశారని ఆయన అన్నారు. కెసిఆర్ పది సొంవత్సరాలలో లక్షల రూపాయలు లోన్లు తీసుకువచ్చి అన్ని వ్యవస్థలను నాశనం చేసారని, రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా జిల్లాలో 44,600 కుటుంబాలకు లక్ష లోపు రుణమాఫీ చేశారని, అదేవిధంగా ఆగష్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు.రైతులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది.రైతులు ధైర్యంగా ఉండాలని,అదేవిదంగా విద్య రంగంలో ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విదగంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన అన్నారు.పార్టీ కోసం పనిచేసిన వారికీ గుర్తింపు ఉంటుందని, వారికి పదవులు దక్కే విదంగా చూస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేస్తే బీజేపీ దేశాన్ని అడుగునకు తొక్కేస్తున్నారని,ప్రతి దానిపై జిఎస్ టి వేస్తు మనకు చేసిన అభివృద్ధి ఏమి లేదు. సోనియా గాంధీ కుటుంబం 20 సంవత్సరాలుగా ప్రధానిగా వుండి సొంత ఇల్లులేదని కానీ మోడీ పది సంవత్సరాలలో ఎంతో సంపాదించడాని ఆయన అన్నారు. బాల్కొండ నియోజకవర్గానికి మూడు రాష్ట్ర పదవులు వచ్చినందుకు అన్ని స్థానిక సంస్థల్లో విజయం సాధించాలని, అందరు బాధ్యతతో కలిసి పని చేయాలనీ ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఖనీజాభివృద్ధి చైర్మన్ ఈరావత్రి అనిల్ మాట్లాడుతూ.... ఈ పది సంవత్సరాలు అధికారంలో లేకున్నా కార్యకర్తలు పడ్డ కష్టాలను మేము చూశామని, పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి అందదండగ వుండి, ఏన్నీ అవకాశాలు వచ్చిన పార్టీ వదలని నేత సుదర్శన్ రెడ్డి అని,పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ఎన్ని కష్టాలు పెట్టిన భయపడకుండా కాంగ్రెస్ కార్యకర్తలు నిలబడ్డారని అందుకే మీరంటే నాకు అభిమానం అని అయన అన్నారు.ఎప్పటికి కాంగ్రెస్ కార్యకర్తలను వదిలి పెట్టమని హామీ ఇచ్చారు. కార్యకర్తల ఋణం తీర్చుకుంటానని, రేవంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుగా నియమితులైనప్పుడు ప్రజలు ఆయనను నమ్మినరాని,కెసిఆర్ ను ఎదుర్కోవాలంటే అది కేవలం రేవంత్ రెడ్డి వల్లనే సాధ్యమని ప్రజలు నమ్మితే దాని విశ్వశించిన సుదర్శన్ రెడ్డి ,మానాల మోహన్ రెడ్డి నేను,రేవంత్ రెడ్డి పక్షాన నిలబడి సరైన నిర్ణయం తీస్కున్నామని, ఎన్ని వ్యక్తిగత ఇబ్బందులు వచ్చిన రేవంత్ రెడ్డి గారే కార్యకర్తల కష్టాలు తీర్చాగలడని నమ్మి అయన వెంట నిలిచామని, బాల్కొండ నియోజకవర్గలోని కాంగ్రెస్ నాయకులకు సహాయం చేయాల్సిన బాధ్యత మన పైన ఉండని అన్నారు. కానీ తెరాస నాయకులకు ఏవిధంగా ప్రజల డబ్బును దోచుకుందామనే ఆలోచన ఉంటే,కాంగ్రెస్ నాయకులకు మాత్రం ప్రజలకు సేవ చేయాలనే ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫి చేసి రైతుల కళ్ళలో ఆనందం నింపారాని, ఈ రోజు మనం అందరం ప్రజల మధ్యలో తిరుగుతున్నాం అంటే అది రేవంత్ రెడ్డి వల్లనే అని ఆయన అన్నారు. ఈ రోజు రాష్ట్రంలో ప్రజల కష్టాలు తెలిసిన సామాన్య వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నడని, కాంగ్రెస్ పార్టీలో వారసత్వ రాజకీయాలు ఉండవని చేసే కృషి వల్లనే గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. కార్యకర్తలకు ధైర్యం ఇవ్వడానికే ఈ కార్యక్రమం జరుగుతుందని, కాంగ్రెస్ జెండా మోసిన ప్రతి వ్యక్తికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు ఎంతో అద్భుతమైన రోజు అని, ఈ రోజును ఎన్నటికీ మరువలేనిదని, సుదర్శన్ రెడ్డి వల్ల నా జీవితమే రాజకీయంగా మలుపు తిరిగిందని, నాకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా అవకాశం ఇచ్చారని, నేను చేసిన ప్రతి పోరాటం లో అండదండగ వుండి సహకారం అందించారాని, సుదర్శన్ రెడ్డి నాకు ఎన్నో అవకాశాలు ఇచ్చారని అయన అన్నారు. బాల్కొండ నియోజక వర్గ నాయకులు నాకు ఎంతో సంహకరించారని, నిజామాబాదు లో చేసిన ప్రతి పోరాటానికి బాల్కొండ నుండి అనేక మంది వచ్చి నా విజయంలో పలుపంచుకున్నారు. ప్రతి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏ పని చెప్పిన వంద శాతం పూర్తి చేసారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నర్సారెడ్డి, దేవరెడ్డి, రాములు, ముత్యం రెడ్డి,సుంకేట రవి, బోదిరే స్వామి, జేజే నర్సయ్య అందరూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేసారు. నాకు వచ్చిన ఈ పదవిలో అందరి కృషి వుంది అని, కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన అందరిని కాపాడాల్సిన బాధ్యత పెద్దల పైన ఉందని సుదర్శన్ రెడ్డి తో అన్నారు. గ్రామ గ్రామాన రైతు రుణమాఫి గురించి తెలపాలని మాణాల మోహన్ రెడ్డి అన్నారు. తహేర్ బిన్ హందన్ మాట్లాడుతూ ఈ రోజు చేస్తున్న సన్మానం ప్రతి కార్యకర్తకు చెందుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాట తప్పకుండ చెప్పిన విధంగా రైతు రుణమాఫి చేసారు, రాబోయే కాలంలో రేవంత్ రెడ్డి కార్యకర్తలకు అండగా ఉంటారని తెలిపారు. వితనాభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ నాకు పదవి వచ్చింది అంటే ఆది కార్యకర్తల గొప్పతనమే అని, కిసాన్ కాంగ్రెస్ విభాగంలో రైతు సమస్యల పట్ల చేసిన పోరాటాలు చూసే కాంగ్రెస్ పార్టీ నాకు పదవి ఇచింది, రైతు రుణమాఫి అనేది దేశ చరిత్రలోనే మరువలేనిది, ఒకేసారి రెండు లక్షులు చేయడం అనేది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమైంది కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు మరింత సంబురాలు చేయాలనీ అయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి,డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి,గొర్త రాజేందర్,నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు,భీమ్గల మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి,బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,మెండోర ముత్యం రెడ్డి,కమ్మర్పల్లి సుంకేత రవి,వేల్పూరు నర్సారెడ్డి,ఎర్గట్ల దేవరెడ్డి,మోర్తాడ్ రాములు, ముప్కల్ ముత్యం రెడ్డి,రుద్రంగి మండల కాంగ్రెస్ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడెం గంగా ప్రసాద్,రత్నాకర్,మర ఛంద్ర మోహన్,చంద్రు నాయక్, ఇట్టం జీవన్,కుంట రమేష్,జేజే నర్సయ్య,రంగు అనిల్ గౌడ్,మరియు అన్ని విభాగాల అధ్యక్షులు మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సులో రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణం కల్పించండి

### టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్



**సుల్తానాబాద్ జూలై 19 (ప్రజా జ్యోతి)**

ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులందరికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కోరారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జరిగిన ఆయిల్ ఫామ్ రైతుల సభకు హాజరైన మంత్రికి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించిందని తెలిపారు. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల సర్వీసులో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారని, స్టేట్ అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచితంగా, ఇతర జిల్లాలో ప్రయాణించేందుకు 1/3వ వంతు చార్జీలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే అక్రిడేషన్ కార్డులు గల జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బాలె శివప్రసాద్, సోన్నాయి టెంకం చంద్రమౌళి, రావి కోటేశ్వర్లు ఆర్ మృత్యుంజయం, గుడ్ల శ్రీనివాస్, అనంతరెడ్డి, శ్రీమంతుల కొండల్, రావి మధుకర్, వీరగోని రమేష్, మేకల మల్లేష్, సదానందం, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వర్షకాలం దృష్ట్యా హెల్ప్ లైన్ ఏర్పాటు చేశాం

### రామగుండం కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్

**గోదావరిఖని , జులై 19, (ప్రజాజ్యోతి)**



భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీ కాంత్ ఒక ప్రకటనలో కోరారు. ప్రధాన%శీ%గా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని, మిగిలిపోయిన ఆహార పదార్థాలు బయట పడవేయకుండా ఇంటి ముందుకు వచ్చే పారిశుధ్య వాహనానికి అందించాలని కోరారు. ఆహార పదార్థాలు బయట పడవేయడ%శీ% వల్ల పందులు , కుక్కలు,దోమలు , ఈగలు పెరిగి అంటువ్యాధులు వ్యాపించడానికి ఆస్కారం ఏర్పడుతుందని తెలిపారు.ఇంటి ఆవరణతో పాటు పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ఎయిర్ కూలర్లు , టైర్లు , కొబ్బరి చిప్పలలో నిలువ ఉన్న నీటిని వె%శీ%టనే తొలగించాలని,కాచి వడబోసి చల్లార్చిన సురక్షిత నీటినే తాగాలని కోరారు. జ్వర లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యున్నిసంప్రదించాలని, వర్షాకాలం దృష్ట్యా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కాలువల్లో పూడిక తొలగించి నీళ్ళు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకు%శీ%టున్నట్లు తెలిపారు.డివిజన్లలో చెత్త ఎప్పటికప్పుడు తొలగించడంతో పాటు బ్లీచింగ్ , స్ప్రే యింగ్ , ఫాగింగ్ చేయిస్తున్నట్లు, మురుగు నీటి గుంతలు , కుంటల్లో ఆయిల్ బాల్స్ వేస్తున్నట్లు తెలిపారు. భూగర్భ మురుగు నీటి కుండీలు శిధిలమైన చోట మరమ్మత్తు చేయించి కొత్త మూతలు అమరుస్తున్నట్లు, మూతలు లేని మురుగు నీటి కుండీలను గమనిస్తే నగర పాలక సంస్థ కార్యాలయంలో లేదా హెల్ప్ లైన్ ఫోన్ నంబర్ 9603666444 కు తెలపాలని కోరారు.